


అభ్యుదయ భావాలతో
వ్యక్తి శక్తిగా మారాడు

- కేయు హెచ్.ఓ.డి ప్రొఫెసర్ డాక్టర్ సంకినేని వెంకటయ్య

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -29 శుక్రవారం 28 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## వందశాతం రుణమాఫీ నిరూపిస్తారా?



- మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.
- దొడ్డువడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది
- బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్

హైదరాబాద్, మార్చి27(జర్నలిస్ట్ వార్త): కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. మిగతాది 2లో...

## డీలిమిటేషన్‌తో నష్టం

- వ్యతిరేకంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం
- రాజకీయ ప్రయోజనం లేనందునే సీట్లు పెంచలేదు
- అవసరమైతే కేంద్రంపై పోరాడుతాం : సీఎం రేవంత్


4లో.

## కక్షసాధింపు చర్యలు తీసుకుంటే

# మీరంతా జైలులోనే

- వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు
- నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు
- తెలంగాణను అప్పులకుప్ప చేసి అప్పగించారు
- అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది
- కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు

హైదరాబాద్,మార్చి27(జర్నలిస్ట్ వార్త): గత 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదని, మేం నిజంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే వాళ్లు అక్కడ కూర్చుని నోటికొచ్చినట్లు మాట్లాడేవారు కాదు, మీ కుటుంబమంతా చర్లపల్లి, చెంచల్‌గూడ జైల్లో ఉండేవారు కానీ, ఆ పని నేను చేయలేదు, ప్రజలు అధికారం ఇచ్చింది నా కక్ష తీర్చుకోవడానికి కాదని నేను విజ్ఞత ప్రదర్శించానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. నా మీద కక్ష చూపిన వారిని దేవుడే ఆసుపత్రిపాలు చేశాడు అని అన్నారు. గురువారం శాసనసభలో బిఆర్ఎస్ సభ్యుడు కె.టి.రామారావు కు సిఎం కౌంటర్ ఇస్తూ సలహాలు, సూచనలు ఎదుటివారికి ఇవ్వడానికే కానీ పాటించడానికి కాదు అన్నట్లుగా కెటిఆర్ వైఖరి ఉందన్నారు.


2లో.

## ఇంకెక్కడి వసుధైక కుటుంబం?

- కుటుంబ వ్యవస్థ క్షీణతపై సుప్రీంకోర్టు ఆందోళన.
- వసుధైక కుటుంబం భావనను విస్మరిస్తున్నామని వ్యాఖ్య
- కుటుంబ కలహాలపై విచారణ సందర్భంగా వ్యాఖ్యలు
- ఒంటరి కుటుంబాల సంఖ్య పెరుగుతోందని ఆవేదన



న్యూఢిల్లీ,మార్చి27(జర్నలిస్ట్ వార్త): భారతీయ కుటుంబ వ్యవస్థ క్షీణిస్తోందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వసుధైక కుటుంబం అనే భావనను విశ్వసించే మనం సొంత కుటుంబ సభ్యులతోనే కలిసి ఉండలేకపోతున్నామని కోర్టు విచారం వ్యక్తం చేసింది. ఈ ధోరణి ఒంటరి కుటుంబాలకు దారితీస్తోందని వ్యాఖ్యానించింది. మిగతాది 2లో...

## 2వేల వీసా దరఖాస్తులు రద్దు

హైదరాబాద్, మార్చి27(జర్నలిస్ట్ వార్త): మోసాల కారణంగా భారతదేశంలోని అమెరికా రాయబార కార్యాలయం 2 వేలకు పైగా వీసా దరఖాస్తులను రద్దు చేసింది. అపాయింట్ మెంట్ ల విషయంలో అక్రమాలు, ప్రధానంగా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి ఆ దరఖాస్తులను సస్పెండ్ చేసినట్లు బుధవారంనాడు తెలిపారు.ఏజెంట్లు, దళారీలు చేసిన సుమారు 2 వేల వీసా అపాయింట్ మెంట్ లను భారతదేశంలోని అమెరికా కాన్సలేట్ ల అధికారులు రద్దుచేశారని యుఎస్ పేర్కొంది. అమెరికా విధానాలను, నిబంధనలను ఉల్లంఘించే ఏజెంట్లు, మధ్యవర్తుల




2లో.

## వచ్చే ఏడాదిలోగా దేవాదుల పూర్తి

దేవన్న పేట పంప్‌హౌజ్ ప్రారంభించిన మంత్రులు

## ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

కార్పొరేషన్ల ద్వారా అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లు వెల్లడించిన కాగ్ నివేదిక ...

అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క


2లో.

## అక్రమంగా ప్రవేశించే వారిని అడుగు పెట్టనివ్వం

- చట్టబద్ధంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం
- దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది
- ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీమార్చి27(జర్నలిస్ట్ వార్త): అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు.



## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

### తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ

న్యూఢిల్లీ,మార్చి27(జర్నలిస్ట్ వార్త): బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.



## 177మంది అధికారులపై కొరడా

రిటైర్ అయి కాంట్రాక్టు పద్ధతిలోపని చేస్తున్న వారిని తొలగిస్తూఉత్తర్వులు

మెట్రో రైల్ ఎండిఎన్‌విఎస్ రెడ్డి, వైటిడిఎ వైస్ చైర్మన్ కిషన్‌రావు తదితరులకు ఉద్వాసన

హైదరాబాద్ మార్చి27(జర్నలిస్ట్ వార్త): : 2014 నుంచి ఇప్పటివరకు రిటైర్ అయి వివిధ శాఖల్లో కొనసాగుతు న్న 177 మందిపై ప్రభుత్వం కొరడా ఝులిపించింది. ఈ నేపథ్యంలోనే రిటైర్‌మెంట్ అయి వివిధ హెూ దాల్లో కొనసాగుతున్న అధికారులు, ఉద్యోగులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువా రం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. ప్ర భుత్వం తొలగించిన వారిలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, రీ అపాయింట్‌మెంట్ కింద పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు ఉన్నా రు. ఇందులోమెట్రో రైల్ ఎండి ఎన్వీవిఎస్ రెడ్డి, హైదరాబాద్ వాటర్‌వర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.సత్యనారాయణ, వైటిడిఏ వైస్ చైర్మన్ జి.కిషన్‌రావు, వైటిడిఏ చీఫ్ ఇంజనీర్, హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి, హెచ్ఎండిఏ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డి.భాస్కర్,హెచ్ఎండిఏ అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పి.రాములు, హెచ్ఎండిఏ ప్లాంటేషన్ అసిస్టెంట్ మేనేజింగ్ డైరెక్టర్ జి.ప్రభాకర్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ డైరెక్టర్, చీఫ్ జనరల్ మేనేజర్ హెచ్‌జిసిఎల్ ఓఆర్ఆర్‌లో పనిచేసే బి.ఆనందమోహన్, టిఎస్ రెరాలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేసే ఎస్.సత్తయ్యలు ఉన్నారు. టియూఎఫ్ఐడిసి, విటిడిఏ, డిఎంఏ, హైదరాబాద్ వాటర్‌వర్క్, మెప్మా, ఈఎన్‌సి పిహెచ్, హెచ్ఆర్‌డిసిఎల్, కుడా, వైటిడిఏ, హెచ్ఎండిఏ. హెచ్ఎంఆర్ఎల్, టిఎస్ రెరా, సుడా, జిహెచ్ఎంసిలో పనిచేసే అధికారులు, ఉద్యోగులను ప్రభుత్వం తొలగించింది. వెంటనే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు

# 2వేల వీసా దరఖాస్తులు రద్దు

(మొదటి పేజి తరువాయి)
విషయంలోనిర్ధాక్షిణ్యంగా వ్యవహరిస్తామని అమెరికా రాయబార కార్యాలయం ఒక పోస్ట్ లో తెలిపింది. అమెరికా కాన్సలేట్ లు తీసుకున్న నిర్ణయాలు తక్షణం అమలులోకి వస్తాయని, ఆ అపాయింట్ మెంట్ లను రద్దు చేస్తున్నామని రాయబారకార్యాలయం తెలిపింది.వ్యాపారం, టూరిజానికి సంబంధించిన బి1, బి2 వీసాలకు సంబంధించిన దరఖాస్తులు ఈ మధ్య కాలంలో చాలా వరకూ పెండింగ్ లో ఉన్నాయి.2022-2023 నుంచీ వాణిజ్య పరమైన, టూరిజానికి సంబంధించిన వీసాల కోసం నిరీక్షించే గడువు 800 నుంచి 1000 రోజులు అంటే దాదాపు మూడేళ్ల వరకూ ఉంటోంది.వీసాల జారీ విషయంలో జరుగుతున్న జాప్యంపై 2022లోనే విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కు భారత ఆందోళనను వివరించారు. అప్పట్లో ఆయన వీసాల జారీలో జాప్యానికి కోవిడ్ -19 ను సాకుగా చూపారు. ఈ జనవరిలో ట్రంప్ రెండో సారి అధ్యక్షుడు అయిన తర్వాత కూడా జైశంకర్ వీసాల జారీలో జాప్యంపై అమెరికా అధికారులను సంప్రదించారు. బిజినెస్, టూరిస్ట్ వీసాలే కాదు. స్టూడెంట్ వీసా దరఖాస్తుల తిరస్కరణలు కూడా పెరిగాయి. అమెరికా ఆర్థిక సంవత్సరం 2023 అక్టోబర్ -2024 నవంబర్ మధ్య అమెరికాలో విద్యాభ్యాసం కోసం ఎఫ్ -1 వీసాల కోసం 6లక్షల 79 వేల మంది భారతీయ విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే, 2 లక్షల 79 వేల అప్లికేషన్లను తిరస్కరించారు. అంటే 41 శాతం దరఖాస్తులను తిరస్కరించారన్న మాట.

# ఇంకెక్కడి వసుధైక కుటుంబం?

(మొదటి పేజి తరువాయి)
ఉత్తరప్రదేశ్ లోని సుల్తాన్‌పూర్ జిల్లాకు చెందిన ఒక మహిళ తన పెద్ద కొడుకును ఇంటి నుంచి బయటికి పంపించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది.

ఈ పిటిషన్‌ను జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం విచారించింది. కుమారుడు తల్లిని అవమానించాడని లేదా ఆమె జీవితంలో జోక్యం చేసుకున్నాడని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని కోర్టు తెలిపింది. ఆస్తికి తండ్రి మాత్రమే యజమాని అని చెప్పలేమని, కుమారుడికి కూడా అందులో వాటా ఉంటుందని కోర్టు పేర్కొంది. కొడుకును ఇంటి నుంచి పంపించేంత తీవ్రమైన చర్యలు తీసుకోవలసిన అవసరం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లాకు చెందిన కల్లూ మాల్, సంతోలా దేవీ దంపతులకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే కుమారులకు, తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాల్లేవు. తమ కుమారుల నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ 2017లో స్థానిక ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా... తల్లిదండ్రులకు నెలకు రూ.8 వేలు చెల్లించాలంటూ ఆదేశించింది. ఈ క్రమంలోనే పెద్ద కుమారుడికి, తల్లిదండ్రులకు మధ్య ఆస్తి వివాదం చెలరేగింది. ఇది కొనసాగుతుండగానే... కల్లూ మాల్ మృతి చెందారు. దాంతో సంతోలాదేవి తన పెద్ద కుమారుడికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఆమె పిటిషన్ పై విచారణ సందర్భంగా కోర్టు కుటుంబ వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేసింది. మనమంతా వసుధైక కుటుంబం అనే భావనను నమ్ముతామని, కానీ కుటుంబ ఐక్యతను కాపాడుకోవడంలో విఫలమవుతున్నామని పేర్కొంది. కుటుంబం అనే భావన కనుమరుగవుతోందని, మనం ఒక వ్యక్తి, ఒక కుటుంబం అనే వ్యవస్థకు చేరువలో ఉన్నామని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.

# వచ్చే ఏడాదిలోగా దేవాదుల పూర్తి

## దేవన్న పేట పంప్‌హౌజ్ ప్రారంభించిన మంత్రులు

వరంగల్, మార్చి27(జర్నలిస్ట్ వార్త): వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్‌ను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి స్విచ్ ఆన్ చేసి గురువారం ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద గోదావరి జలాలకు మంత్రులు ఇద్దరు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ ప్రజలకు మాటిస్తున్నాం.. 2026 డిసెంబర్ లోగా దేవాదుల ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉంది. ఇందులో మూడవ ఫేస్ దేవన్నపేట పంప్ హౌజ్‌ను ఇవాళ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 600 క్యూసెక్కుల నీటిని ఈ మోటార్ ద్వారా ఎత్తిపోస్తున్నామని తెలిపారు. 15 రోజుల్లో మరొక మోటార్‌ను అందుబాటు-లోకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో పూర్తిచేసి సాగు, తాగు నీరందిస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా ఇందిరమ్మ ప్రభుత్వం అందరి సంక్షేమ కోసం పని చేస్తోందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో స్టార్ట్ అయిన దేవాదుల పనులు ఇప్పుడు అదే ప్రభుత్వంలో పూర్తి అవుతున్నాయన్నారు. దేవాదుల ప్రాజెక్ట్‌లోని దేవన్నపేట మోటారును ప్రారంభించామని.. దీని ద్వారా 600 నుంచి 650 క్యూసెక్కుల నీళ్లు ధర్మసాగర్‌కు చేరుతాయని తెలిపారు. తెలంగాణను సస్యశ్యామలంగా మార్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఒక మోటార్ ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అక్కడి నుంచి గోదావరి జలాలు ధర్మసాగర్ రిజర్వాయర్‌లోకి చేరుకున్నాయి. అనంతరం అక్కడ ఇద్దరు మంత్రులు పూజలు నిర్వహించారు. 15 రోజుల్లో మరో మోటార్ ఆన్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని, ఈ ఏడాది చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

# ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

హైదరాబాద్, మార్చి27(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఇః పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు- ఖర్చు చేసినట్టు- కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది.2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు-గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లు-గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

(మొదటి పేజి తరువాయి)
- కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోపా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంచా చాలా ఉన్నాయి.. -క్రై-మ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ-ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిండే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు.

ముఖ్యమంత్రికి ఎవరో ఏకే47 గురించి చెప్పారు. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంట.. అట్టర్ ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్ట- విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు. అని కేటీఆర్ పేర్కొన్నారు.

----

# అక్రమంగా ప్రవేశించే వారిని అడుగుపెట్టనివ్వం

(మొదటి పేజి తరువాయి)
దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది.

వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీంతో అక్రమ చోరబాటు- దారులకు అడ్డుకట్టపడుతుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, వలస చట్టం 2000 ఉన్నాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025 ప్రకారం.. ఎవరైనా నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్ లోకి ప్రవేశిస్తే లేదా దేశంలో ఉంటున్నట్లు- తేలితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని షా తెలిపారు. అక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లా దేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతను పటిష్టం చేయడంతో పాటు- 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికార పార్టీ టీ-ఎంసీపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చొరబాట్లను నివారించేందుకు కంచె ఏర్పాటు కోసం ఆ ప్రభుత్వం భూమిని కేటాయించలేకపోయింది. వారు చొరబాటుదారులపై దయ చూపుతున్నారు. అందుకే 450 కిలోమీటర్ల సరిహద్దులో కంచె వేసే పనులు పూర్తి కాలేదు. అక్రమ వలసదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డులు అందించి వివిధ ప్రాంతాల్లో వారికి సౌకర్యాలు కల్పిస్తోంది. దక్షిణ 24 పరగణాలలో అధిక సంఖ్యలో ఆధార్ కార్డులను గుర్తించాం. కానీ ప్రజలు చింతించాల్సిన అవసరం లేదు. వచ్చే ఏడాది బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటుకాబోతుందని, అప్పుడు వారి భరతం పడతామని అన్నారు.

# కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు



హైదరాబాద్,మార్చి27(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు- ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు- రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు ఆందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ- వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమిషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పొరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు-. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు.

జర్నలిస్ట్ వార్త
శుక్రవారం 28 మార్చి 2025

# అభ్యుదయ భావాలతో వ్యక్తి శక్తిగా మారాడు



- తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వామ్యం
- ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంలో ప్రాధాన్యత
- ప్రాథమిక స్థాయి నుంచి ఎదురీదున కష్టనష్టాలు
- జాతీయ స్థాయిలో రెండు సార్లు సదస్సులు
- కేయు హెచ్.ఓ.డి ప్రొఫెసర్ డాక్టర్ సంకినేని వెంకటయ్య



**హనుమకొండ/మార్చి27(జర్నలిస్ట్ వార్త):**
భారతదేశ చరిత్రలో మహనీయుల గొప్పతనాన్ని పాఠ్యపుస్తకాల్లో పటిష్టం చేశారు. ఉదాహరణకు శత్రు సైన్యాలు దండయాత్ర చేస్తూ స్త్రీలపై అగాయిత్యానికి పాల్పడిన సంఘటనలపై ధ్వజమెత్తిన చత్రపతి శివాజీ శౌర్యం. అశోకుడు రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటించి, పర్యావరణ పరిరక్షణకు నిర్వచనం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నతమైన విద్యను అభ్యసించి, విదేశాల్లో డిగ్రీలు సాధించి, భారత రాజ్యాంగాన్ని రూపొందించే అంశంలో కీలకపాత్ర పోషించారు. ఇలా చెప్పుకుంటూ పోతే మట్టిలో మాణిక్యాల ఎంతోమంది చరిత్రను వ్యవస్థ వెలుగు చూసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నో కష్టనష్టాలను చవిచూచి, చీకటిని చీల్చుకుంటూ వెలుగులోకి వచ్చిన ఎంతోమంది విద్యావేత్తలు ఉన్నత శిఖరాలను అధిరోహించారంటే నమ్మాలి మరి. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామానికి చెందిన హెచ్ ఓ డి ప్రొఫెసర్ డాక్టర్ సంకినేని వెంకటయ్య జీవితం ఓ చరిత్రను సృష్టించింది. బాల్యం నుంచి తన గ్రామంలో తరతరాలు ఉపాధి పనిగా మార్చుకున్న ఇసుక పనికి వెళ్లి ఆ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక స్థాయి నుంచి 10వ, తరగతి వరకు చదువుకున్నారు. అప్పటి ఆర్థిక పరిస్థితులు ఆయనను ఏమాత్రం చదువుకోనివ్వలేదు. 1990-91 సంవత్సర కాలంలో 10వ తరగతి 4 సార్లు ఫెయిల్ అయ్యారు. పట్టువదలని విక్రమార్కుని వలె పట్టుదలను కోల్పోకుండా సప్లమెంటరీ రాసి మరీ పదవ తరగతిని ఛేధించారు. పదవ తరగతి పరీక్షలో ఓటమి చవిచూసిన ఆయన ఓటమి కారణంగా ఎంతో అనుభవాన్ని కూడబెట్టుకున్నారు. ఎంతకాలం కూలి పని చేసినా జీవించగలం అంతేకానీ జీవితం మాత్రం ఉండదని ఆయన అనుభవంలో తెలుసుకున్నారు. దారిద్ర్య పరిస్థితులను చేదించాలంటే ఉన్నతమైన విద్యను అభ్యసించాల్సిందేనని గట్టి నిర్ణయం తీసుకున్నారు. అందుకు నిదర్శనమే 1993-95 సంవత్సరంలో వర్ధన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. పట్టుదలతో చదువుకుని కాలేజీ టాపర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. అక్కడ మొదలైన ఆయన విద్య ప్రస్థానం, జీవిత పోరాటం ప్రస్తుతం వరంగల్ జిల్లా కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం అధిపతిగా హెచ్.ఓ.డి బాధ్యతలు చేపట్టేలా చేసింది. ఇంటర్మీడియట్ టాప్ స్టూడెంట్ గా గుర్తింపు సాధించుకున్న ఆయన కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గా గుర్తింపు రావడానికి మధ్యకాలంలో ఎంతగానో శ్రమించారు. ఇంటర్మీడియట్ అనంతరం 1995- 98 వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత 1998- 2000 సంవత్సరంలో(పీజీ) పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. 2001- 2004 సంవత్సరంలో (ఎంఫిల్) కంప్లీట్ చేశారు. ఈ క్రమంలోనే రాజనీతి శాస్త్రం విభాగంలో టీచింగ్ ప్రారంభించారు. 2005 నుంచి 2009 సంవత్సరంలో (పీ.హెచ్.డి) పూర్తి చేశారు. అందులో భాగంగా(ఎంసీజే)మాస్ కమ్యూనికేషన్ ఆఫ్ జర్నలిజం చేశారు. 2011 సంవత్సరకాలంలో ఆల్ ఇండియా లెవెల్ (పిడిఎఫ్) పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ సాధించారు. ఇలా అనేక మార్గాలలో పయనిస్తున్న ఆయన జీవితం చిట్టచివరికి రాజనీతి శాస్త్రం అధిపతిగా కాకతీయ యూనివర్సిటీలో స్థిరపడింది.




## సరిగ్గా నేటితో సంవత్సరకాలం పూర్తి



ప్రొఫెసర్ డాక్టర్ సంకినేని వెంకటయ్య 2024 మార్చి 28 రోజున హెచ్.ఓ.డి బాధ్యతలు తీసుకున్నారు. సరిగ్గా నేటితో ఆయన బాధ్యతలు చేపట్టి సంవత్సరకాలం పూర్తయింది. 2024 సెప్టెంబర్ 22వ, తేదీన కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం విభాగంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా 5 నుంచి 6 వందల మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో యూనివర్సిటీ చరిత్రలో గుర్తుండి పోయేలా ఓ జ్ఞాపికను సంపాదించుకోవడం గర్వ కారణమని విద్యార్థులతో చర్చించారు. ఖర్చులతో కూడుకున్న అంతర్గత హాల్ ఏర్పాటుకు వారు శ్రీకారం చుట్టారు. ఎంతోమంది విద్యావేత్తలకు భవిష్యత్తు మార్గాలను రూపొందించిన రాజనీతి శాస్త్రం విభాగానికి తమ వంతుగా చేయూతనివ్వడానికి పూనుకున్నారు. దాదాపు 80 నుంచి 90 మంది సహకరించి నిధులు సేకరించారు. విద్యార్థుల సహకారంతో మొట్టమొదటి కార్యచరణ 7 నుంచి 8 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసుకున్న అంతర్గత హాల్ 2024 సంవత్సరం మార్చి 9న ప్రారంభించినట్లు వారు తెలిపారు. రాజనీతి శాస్త్రం విభాగంలో విద్యను పూర్తి చేసుకుని వెళ్లిపోయిన పూర్వ విద్యార్థులతో సమ్మేళనం నిర్వహించి, మనసులో మాట చెప్పగానే విద్యార్థులంతా నిధులు సేకరించి నూతన కార్యచరణకు చేయూతనిచ్చిన ప్రతీ విద్యార్థికి ఆయన అభినందనలు తెలిపారు.

## జాతీయ స్థాయి సదస్సులు

రాజనీతి శాస్త్రం విభాగంలో హెచ్.ఓ.డి ప్రొఫెసర్ డాక్టర్ సంకినేని వెంకటయ్య బాధ్యతల చేపట్టిన సమయం నుంచి రెండుసార్లు జాతీయ స్థాయిలో సదస్సులు నిర్వహించారు. 2024 సెప్టెంబర్ 27వ, తేదీన సింపోజియం చర్చ వేదిక ఒకరోజు సదస్సును ఏర్పాటు చేశారు. అనంతరం 2025 మార్చి 21,22 తేదీలలో 2 రోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు రాత్రి అంతా సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. రెండవ సారి జాతీయ స్థాయిలో చేపట్టిన సదస్సుకు వివిధ రాష్ట్రాల ప్రొఫెసర్లు హాజరయ్యారు. ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం భారతదేశ సంకీర్ణ ప్రభుత్వాల ప్రాధాన్యత అనే నిర్వచనంపై సదస్సు కొనసాగిందన్నారు. సంకీర్ణ ప్రభుత్వాల యొక్క విధానంపై ఒక్కొక్కరి అభిప్రాయాల ప్రకారం 100 పేపర్లు సేకరించి, 100 పేపర్లతో వినూత్నమైన రీతిలో బుక్ తయారు చేసి సదస్సులోనే ఆవిష్కరించినట్లు చెప్పారు. సంకీర్ణ ప్రభుత్వాల ప్రాధాన్యత అనే అంశంపై 2 రోజులపాటు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా రాజనీతి శాస్త్రం విభాగ అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సంకినేని వెంకటయ్యను అభినందనలతో ముంచెత్తారు.



## తెలంగాణ రాష్ట్ర సాధనలో

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాష్ట్ర ప్రజల 60 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎంతోమంది పోరాట యోధులు అసువులు బాసినారు. చిట్టచివరిగా ఎంతో మంది విద్యార్థుల బలిదానం తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని ఉద్యమ స్ఫూర్తితో సిద్ధించింది. ఈ క్రమంలో ప్రస్తుత రాజనీతి శాస్త్రం హెచ్ ఓ డి వెంకటయ్య కీలకమైన పాత్రను పోషించారు. సకలజనుల సమ్మె, పంటవార్పు కార్యక్రమం, రాస్తారోకోలు, ధర్నాలు, అనేక ఉద్యమ కార్యక్రమాలలో అత్యుత్తమంగా పాల్గొని తమ వంతు భాగస్వామ్యం నిర్వర్తించారు. ఉద్యమ పోరాట సమయంలో నిర్వర్తించిన కార్యక్రమాలలో భాగంగా పోలీసులు 3 సార్లు కేసులు పెట్టి జైలుకు పంపించిన చరిత్ర ఆయనది.

## ఏబిసిడి వర్గీకరణ ఉద్యమ స్ఫూర్తి

హెచ్ ఓ డి ప్రొఫెసర్ డాక్టర్ వెంకటయ్య 2000 సంవత్సరం పీజీ చదువుతున్నప్పుడు దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ యూనివర్సిటీ ప్రెసిడెంట్, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, 2005 సంవత్సరంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్, 2009లో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి, ఎమ్మార్పీఎస్ జాతీయ కౌన్సిల్ మెంబర్, ప్రస్తుతం ఎంఎస్పి జాతీయ నాయకులుగా వ్యవహరిస్తున్నట్లు వారు వివరించారు. ఈ ఉద్యమ ప్రస్థానంలో మరో కీలకమైన ఘట్టం ఏమిటంటే ఏబిసిడి వర్గీకరణ కోసం చేపట్టిన ఉద్యమంలో భాగంగా నిరసనలు ధర్నాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్ధన్నపేట పర్వతగిరి పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదై, వర్గీకరణ కోసం మరో 4 సార్లు జైలు జీవితాన్ని అనుభవించారు. ఒకసారి రాష్ట్ర సాధన కోసం చేపట్టిన ఉద్యమం, మరోసారి ఏబిసిడి వర్గీకరణలో భాగంగా ధర్నా, నిరసన కార్యక్రమాల్లో 2 సార్లు వారు జైలు జీవితాన్ని అనుభవించారు.

## పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే

జీవితమనే ప్రయాణంలో ప్రతి వ్యక్తికి అత్యుత్తమంగా పట్టుదల ఉండాలని, అప్పుడే గమ్యాన్ని చేరుకోగలమని కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం విభాగ అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సంకినేని వెంకటయ్య అన్నారు. మారుమూల ప్రాంతంలో ప్రాథమిక స్థాయి నుంచి విద్యను అభ్యసించిన ఆయన అనేక కష్టాలను, ఒడిదుడుకలను ఎదురుకోవాల్సిన సందర్భాలు ఆయన జీవితంలో వచ్చాయని చెప్పారు.
అలాంటి ఆర్థిక ఇబ్బందులు కలిగిన కుటుంబంలో జన్మించి, ఉన్నతమైన భవిష్యత్తు కావాలంటే కేవలం విద్యతో మాత్రమే సాధ్యమవుతుందని గుర్తించారు. కూలి పనులు చేస్తూ తమ తల్లిదండ్రులు ఆయనను చదివిస్తున్న క్రమంలో వారి కష్టాన్ని కల్లారా చూసిన ఆయన చలించిపోయారు. పట్టుదలతో చదువుకుని ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం విభాగ అధిపతిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్రం విభాగ అధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సమయంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై ఆయనను ఉత్సాహపరిచి, అభినందించినట్లు తెలిపారు. పేద కుటుంబాల్లో జన్మించడం శాపం కాదన్నారు. అలాంటి పరిస్థితులను అనుభవిస్తూ ఒక్కొక్క మెట్టు ఎక్కినప్పుడే గమ్యం విలువ తెలుస్తుందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎవరికివారు పట్టుదలతో చదువుకోవాలి. జీవిత లక్ష్యాలను సాధించుకునే దిశగా ప్రయాణించాలి. ప్రయాణంలో ఎదురైన కష్టనష్టాలు, ఆటుపోట్లు అనుభవాలుగా మారి వ్యక్తిని ఓ స్థానంలో నిలబెడతాయన్నారు. ప్రతి ఒక్కరు పట్టుదలతో చదువుకుని ఎవరి భవిష్యత్తును వారే మార్చుకోవాలని సందేశం ఇచ్చారు. ఇలా ఎంతోమంది మహోన్నతుల చరిత్రను పోలిన విధంగా అట్టడుగు స్థాయి నుంచి అనేక మార్గాలలో వెంకటయ్య జీవిత ప్రయాణం పట్టుదలతో సాగింది.

# టెన్త్ పేపర్ లీకేజీలో ఇద్దరు అధికారుల సస్పెన్షన్

కామారెడ్డి మార్చి27(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పరీక్షా పత్రం లీకేజీ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయి. అధికారులు చర్యలు తీసుకుంటున్నా.. లీకేజీలు మాత్రం ఆగడం లేదు. తాజాగా బుధవారం కూడా కామారెడ్డిలో లీకేజీ ఘటన చోటు-చేసుకుంది. జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో సిబ్బంది పరీక్షా పత్రంలోని కొన్ని ప్రశ్నలను లీక్




చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీ అయింది. పరీక్షకు కొన్ని నిమిషాల ముందు సిబ్బంది కొందరు ప్రశ్నలను కాగితంపై రాసి బయటకు పంపారు. ఆ ప్రశ్నలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నారు. జుక్కల్ పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీల్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ భీం, ఇన్విజిలేటర్ దీపికపై సస్పెన్షన్ వేటు వేశారు.

# ఎసిబికి చిక్కిన విద్యుత్ అధికారి

## లంచం తీసుకుంటుండగా పట్టివేత

హైదరాబాద్, మార్చి27(జర్నలిస్ట్ వార్త): అవినీతి అధికారులను ఎసిబి అధికారులు దాడులు నిర్వహిస్తూ కటకటాల్లోకి నెడుతున్నా వారి తీరు మారడం లేదు. ఎసిబి అధికారులు దాడుల్లో మరో విద్యుత్ శాఖ అవినీతి అధికారి కటకటాల పాలయ్యాడు. జీడిమెట్ల డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎలక్ట్రికల్ ఏఈ ఎస్ సురేందర్ రెడ్డి దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్‌లో పని చేస్తున్నాడు. దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని బౌరంపేటకు చెందిన ఓ వ్యక్తి కి సంబంధించిన 11 కెవి లైన్ షిఫ్టింగ్ కోసం ఎస్టిమేషన్ వేసేందుకు 30 వేలు రూపాయల లంచం ఆశించడంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదుతో గురువారం 2:45 నిమిషాలకు అవినీతి నిరోధక శాఖ సిటీ- రేంజ్ యూనిట్-2 డిఎస్పీ పి.శ్రీధర్ నేతృత్వంలో డి.పోచంపల్లి సబ్ డివిజన్ కార్యాలయంలో దాడులు నిర్వహించిన ఎసిబి అధికారులు బాధితుని దగ్గర నుండి 30 వేలు లంచం తీసుకొని కుడి చేతి ద్వారా ప్యాంట్ జేబులో పెట్టు-కుంటు-ండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. సదరు ఏఈ సురేందర్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా దొమ్మర పోచంపల్లి సబ్ డివిజన్‌లో విధులు నిర్వహిస్తూ పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటు-న్నట్లు- సమాచారం. అతనిని అరెస్ట్ చేసిన అధికారులు విచారణ నిమిత్తం నాంపల్లి ఎసిబి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం రహస్యంగా ఉంచుతామన్నారు.

# సెర్ఫ్ సంస్థలు నిర్దేశించుకున్న లక్ష్యా సాధనకు చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్

భూపాలపల్లి/మార్చి27(జర్నలిస్ట్ వార్త):సెర్ఫ్ సంస్థలు నిర్దేశించుకున్న లక్ష్యా సాధనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్గు రువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపిలకు పెండింగ్ కమీషన్ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్వయంగా సహాయక మహిళా సంఘాలకు ప్రైవేటు ఆర్డర్లు సైతం స్టిచింగ్ చేపట్టాలని సూచించారు. నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యాసంగి ధాన్యం కొనుగోలుకు ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపిలకు కేటాయించాలని తెలిపారు. ధాన్యం దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో నూతన కేంద్రాలు ఏర్పాటు సైతం మహిళా సంఘాలకు కేటాయించాలని తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు నిర్వహణకు మహిళా సంఘాలకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని



సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేస్తామని అన్నారు. వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న వృద్ధులు మరణిస్తే అర్హతను బట్టి జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేయాలని సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి పింఛన్లు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.

3 నెలలు ఫింఛన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని, వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసి పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని తెలిపారు. విద్యార్థులకు యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్స్ పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్స్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని సూచించారు. నియోజకవర్గ, మండల కేంద్రాలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ తయారు చేయాలని తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హొటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా రద్దీగా ఉండే విధంగా చేయాలని అన్నారు.

జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి లబ్ధిదారులకు సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల



సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద, సాధారణ భీమా అమలు అవుతుందో పరిశీలించి లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ లో మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓ ను ఆదేశించారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాల శాఖ వద్ద పెండింగ్ ఉన్న వివరాలు అందచేయాలని సంబంధిత అదికారులను అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాములు, డిఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి పుష్కరాల పనులను పూర్తి చేయ్యాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి/మార్చి27(జర్నలిస్ట్ వార్త):** సరస్వతి పుష్కరాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వీడియో కాన్ఫరెన్స్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత సమయానికి పుష్కరాల పనులను పూర్తి చేయడం కోసం డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రతివారం జరుగుతున్న పుష్కరాల పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు విఐపి పుష్కర ఘాట్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కర ఘాట్ లో స్నానఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటుతో పాటు గోదావరి తీరంలో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్మాణం చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మిషన్ భగీరథ ద్వారా మంచినీటి ట్యాంకు



నిర్మాణం పైపులైను ఏర్పాటు, పార్కింగ్ స్థలాల వద్ద నీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. టూరిజం శాఖ ద్వారా టెంట్ సిటీ ఏర్పాటు చేయనున్నందున వివిధ పరిశ్రమల టెంట్ సిటీ ఏర్పాటు కు స్థల సేకరణ చేపట్టాలని తెలిపారు. దేవాదాయ శాఖ ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ట్రాన్స్ఫార్మర్ ల ఏర్పాటు, కరెంట్ పోల్స్ మార్చుట, ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పంచాయితి శాఖ ద్వారా పారిశుధ్య పనులు చేపట్టాలని అదనపు సిబ్బందిని నియమించాలని



తెలిపారు. తాత్కాలిక ఆర్.టి.సి బస్టాండ్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులు తమ తమ పనుల వద్ద క్షేత్ర స్థాయిలో పర్యటించి ఏప్రిల్ 30 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ కమిటీ ద్వారా ప్రతి వారం సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి అధికారి నిబద్దతతో జరుగుతున్న పనులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపి ఓ నారాయణరావు, సిపిఓ బాబా రావు, డిపో మేనేజర్ ఇందు తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ హాస్పిటల్ పై తీవ్ర అసంతృప్తి

**ఐనవోలు/మార్చి26(జర్నలిస్ట్ వార్త):**



మండల కేంద్రంలో వెటర్నరీ హాస్పిటల్ కి సంబంధించిన విషయంలో మండలానికి సంబంధించిన గ్రామాలు లోని రైతులు వెటర్నరీ హాస్పిటల్ పై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు ఈ మండలంలో లోని వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ లేక గొల్ల కురుమలు గొర్లకు మేకలకు పశువులకు ఏమైనా వ్యాధులు వస్తే ప్రైవేటు డాక్టర్లను సంప్రదించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు ఈ విషయంపై గతంలో రైతుల ఆవేదన అర్థం చేసుకున్న జిఎంపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి నలబెట్ట చిన్న రాజు వెంటనే స్పందించి మండలానికి ఒక డాక్టర్ను ఏర్పాటు చేయాలని పత్రికపరంగా అధికారులకు వ్యక్తపరిచిన విషయం అందరికీ తెలిసిందే అధికారులు వెంటనే స్పందించి నందన గ్రామానికి సంబంధించిన వెటర్నరీ డాక్టర్ను అయినవోలు మండలాన్ని కూడా చూసుకోవాలని అధికారులు ఆదేశించిన విషయం తెలిసినదే వారానికి రెండు రోజులు వస్తున్నా ఇక్కడ రైతులకు మిగతా రోజులు ఏమన్నా వ్యాధులు వస్తే ప్రైవేటు డాక్టర్లు చూపించుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తపరిచినారు ఇప్పటికైనా అధికారుల స్పందించి పర్మనెంట్గా డాక్టర్ని ఏర్పాటు చేయాలని మరియు హాస్పటల్ కరెంటు సదుపాయం ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసినారుద

# పోచమ్మ దేవాలయానికి విరాళం

## - అందించిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



సంగెం/మార్చి27(జర్నలిస్ట్ వార్త): సంగెం మండలం కాట్రపల్లి వడ్డెర గూడెంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఇనగాల చారిటబుల్ ట్రస్టు సహకారంతో 50 వేల రూపాయల విరాళంగా అందించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతను ప్రోత్సహించేందుకు, దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ప్రజలందరూ భగవంతుడి కృపతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం దేవాలయాల నిర్వాహకులు, మండల అధ్యక్షులు చొల్లేటి మాధవ రెడ్డి, ఇతరాత్ర నాయలుకులు చైర్మన్ ని శాలువాతో సన్మానించారు.



# డీలిమిటేషన్‌తో నష్టం

## వ్యతిరేకంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం

## రాజకీయ ప్రయోజనం లేనందునే సీట్లు పెంచలేదు

## అవసరమైతే కేంద్రంపై పోరాడుతాం : సీఎం రేవంత్



హైదరాబాద్:మార్చి27(జర్నలిస్ట్ వార్త): కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. రాజకీయ ప్రయోజనాలు లేకపోవడం వల్లే తెలుగు రాష్ట్రాల్లో శాసనసభా నియోజకవర్గాల సంఖ్యను కేంద్ర ప్రభుత్వం పెంచలేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. గురువారం శాసనసభలో డీలిమిటేషన్‌కు వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో సీఎం తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం సీఎం మాట్లాడుతూ 'డీలిమిటేషన్‌లో జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలు 119 నుంచి 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను అధికం చేయాలి. మహిళలకు కేటయించాలి. జనాభా నియంత్రణపై కేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించడంలో విఫలమయ్యాయి. ప్రస్తుతం డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరుగుతున్నదని' సీఎం చెప్పారు. 1971లో రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్‌ను 25ఏండ్ల వరకు నిలిపేశారు. అప్పట్లో గందరగోళం నెలకొంది. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని అందులో తీర్మానం చేశాం. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను మాజీ ప్రధాని వాజ్‌పేయి కూడా వ్యతిరేకించారు. దీనిపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉంది. డీలిమిటేషన్ జరిగితే ఇది 19 శాతానికి పడిపోతుందని' సీఎం చెప్పారు. దీనికి వ్యతిరేకంగా అందరూ ఒకేమాటపై ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలు, రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలి. ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలు పెంచాలని పునర్విభజన చట్టంలో ఉంది. ఇప్పటివరకు వాటిని పెంచలేదు. కేంద్రం వివక్ష చూపుతున్నది. జమ్మూకాశ్మీర్‌లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారన్నారు. సిక్కింలో 2018లో అప్పటి క్యాబినెట్ తీర్మానం చేస్తే, ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ కొనసాగిస్తున్నారు. రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్ల పెంపును కేంద్రం పట్టించుకోలేదు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు వాటా తక్కువ వస్తున్నది. ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉంది' సీఎం రేవంత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ విధానాలను ప్రజల ముందు ఉంచేందుకే సభలోఈ తీర్మానం ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ విషయంలో అవసరమైతే పోరుబాట పడతామని ప్రకటించారు. త్వరలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మాజీ కుందూరు జానారెడ్డి ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేశారు. సీఎం ప్రసంగం అనంతరం స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్మానాన్ని సభ ఆమోదానికి ఉంచారు. ఆయా పార్టీలన్నీ ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చాయి.



# జిల్లా రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన

# జక్కంపూడి

## మంత్రి తుమ్మల ప్రధాన అనుచరుడుగా జిల్లాలో ప్రత్యేక గుర్తింపు.

## పార్టీ ఏదైనా అభివృద్ధే ఆయన మంత్రం

## బిల్లుపాడులో విగ్రహం ఏర్పాటుకు కనివిని ఎరుగని ఏర్పాట్లు



**తల్లాడ/మార్చి27(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో రాజకీయ ఓనమాలు తెలిసిన వారికి జక్కంపూడి కృష్ణమూర్తి పేరు తెలియదనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆ పేరే ఉమ్మడి జిల్లాలో ఒక బ్రాండ్ లా మారుమోగింది. 40ఏళ్ల ఘన చరిత్ర కలిగిన రాజకీయ నేపథ్యం ఉన్న ఆయన జిల్లాలో తనదైన శైలిలో రాజకీయ పాత్ర పోషించారు. రాష్ట్ర సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రదాన అనుచరుడుగా ఉంటూ జిల్లాలో అభివృద్ధి పనులను తీసుకురావడంలో ప్రత్యేక చొరవ చూపించారు.

### 1983లో తెదేపాలో చేరిక



1983 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధినేత స్వర్గీయ ఎన్టీ రామారావు తెదేపాను స్థాపించి రాజకీయాల్లో పెనుమార్పు తీసుకొచ్చారు. జక్కంపూడి ఆనాడు తుమ్మల నాగేశ్వరావుతో పాటు తెదేపా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో అత్యంత సన్నిహిత్యం కలిగి ఉన్నాడు. ఆయన చేరికతో తల్లాడ మండలంలో భారీగా తెదేపాలో వలసలు ఊపందుకున్నాయి.



### జనతా పార్టీలో రాజకీయ ప్రస్థానం

1976 సంవత్సరంలో జక్కంపూడి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి జిల్లా నాయకులు చేకూరి కాశయ్య ఆధ్వర్యంలో జనతా పార్టీలో రాజకీయ అరంగ్రేటం చేశారు. రాజకీయంగా తొలి అడుగులను ప్రారంభించారు.





### 1978లో సర్పంచిగా

తల్లాడ మండలంలోని రామచంద్రపురం, బిల్లుపాడు, వెంకటగిరి గ్రామాలను కలుపుకొని గ్రామ సర్పంచిగా ఆయన విజయం సాధించారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత వెనుతిరిగి చూడకుండా గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారు.

### 1996లో తల్లాడ సొసైటీ చైర్మన్ గా

తల్లాడ సొసైటీ చైర్మన్ గా జక్కంపూడి కృష్ణమూర్తి 1996లో విజయం సాధించారు. అప్పుడు తల్లాడ, కల్లూరు మండలాలను కలుపుకొనిపోయే విధంగా సాగర్ కాలవలను తీసుకొచ్చి ఈ ప్రాంత పంటల సాగు చేసుకునే విధంగా ఆయన కృషి చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా, మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా విధులు నిర్వహించి పార్టీలో కీలక భూమిక పోషించారు.ఌ

### 2014లో టిఆర్ఎస్ చేరిక..

ఆనాడు సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఆయన టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనతి కాలంలోనే తుమ్మలకు మంత్రి పదవి రావడంతో ఆయన అండతో తల్లాడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. తల్లాడ మండలంలోని చుట్టుపక్కల రహదారులన్నీ, లింక్ రోడ్లన్నీ తీసుకురావటంలో జక్కంపూడి కీలకపాత్ర పోషించారు. ఆనాడు బురదలో మంత్రి తుమ్మలను తీసుకొచ్చి రోడ్లు పోసే విధంగా కృషి చేయటంతో ఇప్పటికీ కూడా తుమ్మల ఆయన చొరవతోనే అభివృద్ధి చేశానని అనేక బహిరంగ సభల్లో చెబుతుంటాడు.

### 2013, 2018లో సతీమణి ప్రేమలత విజయం

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామ సర్పంచ్ గా ఆయన సతీమణి ప్రేమలత రెండు ధపాలు విజయం సాధించారు. గ్రామ అభివృద్ధి తో పాటు చుట్టుపక్కల గ్రామాలను కూడా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయకుండా నిధులు తీసుకొచ్చారు.

### తండ్రికి తగ్గ తనయుడిగా కిషోర్..



తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ప్రముఖ కాంట్రాక్టర్, ఆయన కుమారుడు జక్కంపూడి కిషోర్ రాజకీయాల్లో కీలక పాత్ర భూమిక పోషిస్తున్నారు. తండ్రి లేని లోటును ఆయన తీరుస్తూ గ్రామ ప్రజలకు తల్లాడ మండల ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. రాజకీయంగా నిత్యం ప్రజలతో మామేకమవుతున్నారు. తండ్రి విగ్రహ ప్రారంభం ఏర్పాట్లు , బిల్లుపాడు గ్రామ ప్రజలు విజయవంతంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.



### కనివిని ఎరుగని రీతిలో విగ్రహం ప్రారంభానికి సన్నాహాలు

జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన జక్కంపూడి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈనెల 29వ తేదీన విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఎంపీ రఘురాం రెడ్డి, పలువురు సినీ ప్రముఖులు, జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. గత పది రోజుల నుండి ఈ కార్యక్రమాలు విజయవంతంలో ఆయన కుమారులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు.

---

# ఒంటిమామిడిపల్లి పాఠశాలలో కృత్యాధార బోధనా విధానాలు

## - పాల్గొన్న మూడు పాఠశాలల విద్యార్థులు



ఐనవోలు/మార్చి27(జర్నలిస్ట్ వార్త): పీఎం శ్రీ ఒంటిమామిడిపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం వివిధ రకాల కృత్యాధార బోధనా విధానాలు ప్రదర్శించారు. సమ్మిళత విద్యా బోధన, సమాజ భాగస్వామ్యంతో అభివృద్ధి పదంలో నడుస్తున్న అనుసరణీయ విధానాలు మండలంలోని అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
(ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్) పాఠశాలల జంటీకరణ కార్యక్రమంలో భాగంగా ఒంటిమామిడిపల్లి ఉన్నత పాఠశాలకు ముఖ్య అతిధిగా హాజరైన అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ పలు పాఠశాలల ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా ఎలాంటి పరిజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చు అన్న విషయమై వివరించారు.
2023-24 తొలి దశ పిఎం శ్రీ పాఠశాలల్లో ఎంపికైన నాటి నుండి నేటి వరకు పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు, కృత్యాలు, బోధనాభ్యాసన సామాగ్రి, గణిత సర్కిల్, సైన్స్ సర్కిల్, యూత్ క్లబ్, ఎకోక్లబ్, బాలికలకు స్వయం రక్షణ కార్యక్రమంలో భాగంగా కరాటే శిక్షణ, సైన్స్ ల్యాబ్, ఆట వస్తువులు, చెత్త బుట్టలు, 10 కంప్యూటర్లు, ప్రింటర్, గ్రంథాలయం, కిచెన్ గార్డెన్ తదితర సౌకర్యాల కల్పనలో భాగంగా ప్రభుత్వం దాదాపు 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధుల ద్వారా ఇప్పటికే 300 మంది విద్యార్థులను నాగార్జున సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం సందర్శించి, క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా సైన్స్ సెంటర్, భద్రకాళి బండ్, వనవిజ్ఞాన్, నిట్ వరంగల్ అన్ని రకాల ల్యాబ్ లు, క్లాస్ రూములు, లైబ్రరీ తో పాటు సీనియర్ ప్రొఫెసర్లతో భవిష్యత్తు నిర్మాణంలో కీలక సమయం ఈ పాఠశాల విద్యా అని అవగాహన కల్పించారు. పీఎం శ్రీ ఒంటి మామిడి పల్లి పాఠశాలలో జరుగుతున్న ఇంతటి అభివృద్ధి పనులను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేకంగా ఒకరోజు చూపించాలన్న జిల్లా అధికారుల ఆజ్ఞ మేరకు పాఠశాలకు ఐనవోలు మండలంలోని గర్మిళ్లపల్లి, ముల్కలగూడెం, పెరుమాండ్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు 15 మంది ఉపాధ్యాయులు ఉదయమే ఒంటిమామిడిపల్లికి చేరుకొని, పాఠశాల ఆవరణలో గల వివిధ రకాల ఆట వస్తువులతో ఆడుతూ, పాడుతూ సందడి చేశారు, ఉపాధ్యుల ఆధ్వర్యంలో సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, ప్లే ఏరియా తదితర వసతులు అన్ని సందర్శించి సైన్స్, గణితం, కంప్యూటర్ పట్ల అవగాహన పొందినారు. ఈ కార్యక్రమంలో మరొక అతిథి గా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి పులి ఆనందం మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, ప్రభుత్వం ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఒంటిమామిడి పల్లి పాఠశాలలో జరుగుతున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు ఆదర్శనీయం, అనుసరణీయం అందుకే మూడు పాఠశాలల విద్యార్థులకు ఒంటిమామిడి పల్లి పాఠశాలను సందర్శించే అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు.అందరూ విద్యార్థులకు చక్కటి అవకాశం కల్పించారని, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సదానందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సకినాబీ, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్, వైస్ చైర్మన్ గోనె రాజు, సభ్యులు తాటికాయల ఆనందం, మొహమ్మద్ ఇబ్రహీం, కరుణాకర్, రాజు, అడ్వైజర్ మొహమ్మద్ రఫీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






---

# కిష్టారం ఓసి వద్ద సమస్యగా మారిన

# తాత్కాలిక పరిష్కారం

## లారీల కారణంగా దుమ్ము ధూళి - ఇబందులు పడుతున్న ప్రయాణికులు





సత్తుపల్లి/మార్చి27(జర్నలిస్ట్ వార్త):
సత్తుపల్లి మండలం కిష్టారం ఓసి ముఖద్వారం వద్ద రహదారి వాటరింగ్ తో చిత్తడిగా మారుతుంది. ఓసి లోపల నుంచి బొగ్గుతో వచ్చే లారీల కారణంగా దుమ్ము ధూళి లేచి రహదారిపై పడడంతో సింగరేణి అధికారులు రోడ్డుపై వాటరింగ్ చేస్తున్నారు, నీరు ఎక్కువగా చేరడం వల్ల అక్కడ చిత్తడి గా మరి ఆ రహదారిలో ప్రయాణించే వారికి చాలా ఇబ్బంది గా మారింది. దీంతో ద్విచక్ర వాహనదారులు ప్రతి రోజు ఎవరో ఒకరు ఆ చిత్తడి బురద లో జారీ ప్రమాదాలకు గురవుతున్నారు,ఆ రహదారిలో రద్దీ ఎక్కువగా ఉంటుంది ఓసీల నుండి వచ్చే వాహనాలు,ఆ రహదారిపై ప్రయాణించే వాహనాలు రద్దీ వలన ద్విచక్ర వాహనదారులు ప్రాణాల అర చేతిలో పట్టుకొని ప్రయాణం చేస్తూ ఉంటారు దాన్ని తగ్గట్టుగానే ఈ బొగ్గు దుమ్ము, దూలి లేవకుండా చేసే వాటరింగ్ సక్రమంగా చేయక ఎక్కువగా వాటర్ వదలడం వలన ఆ బొగ్గు దూళి మట్టి ఇవన్నీ నీళ్ళల్లో కలిసి చిత్తడి గా మారి వాహనాలు స్కిడ్ అవుతున్నాయి. అందువలన దీనికి తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని అటు ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, ఓపెన్ హౌస్




గణపురం/మార్చి27(జర్నలిస్ట్ వార్త):
గణపురం మండల కేంద్రంలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం అకాడమీ లో బోధించిన పాఠ్యాంశాలు చార్ట్స్ డెమో ప్రదర్శనలు వివిధ కృత్యాలు రైమ్స్ తల్లిదండ్రులు వారి పిల్లలు స్వయంగా చాటులోని ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు విద్యా విధానంలో విద్యార్థులకు టీచర్స్ ట్రైనింగ్ పిల్లల విద్యా కౌశలాలు మెరుగుపరచడానికి ప్రైమరీ టీచర్స్ తల్లిదండ్రుల సమక్షంలో అడిగి తెలుసుకున్నారు తల్లిదండ్రులు పిల్లల యొక్క మెరుగైన విద్యాభ్యాసం చాలా బాగున్నాయి అని సంతోషపడ్డారు ప్రైమరీ టీచర్ సహాయంతో మేనేజ్మెంట్ వారు ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది విద్యార్థులకు ఎల్కేజీ, యూకేజీ కిన్డర్ గార్డెన్ విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు అనంతరం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం తద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు డిగ్రీలు మెడల్స్ ప్రధానం చేయడమైనది పాఠశాల ప్రీపెయిడ్ టీచర్స్ పేరెంట్స్ ని సాధారణంగా ఆహ్వానించడం జరిగింది పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ సార్ మాట్లాడుతూ పిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వడం వల్ల మానసికంగా శారీరకంగా కృంగిపోయి వ్యాధులు వస్తున్నాయని వాటినీ తల్లిదండ్రులు పిల్లలకు దూరంగా ఉంచాలని గుర్తు చేశారు ఈ రోజుల్లో మొబైల్ ద్వారా పిల్లలకు సైట్ పెరిగి ప్రమాదంలో పడిపోతున్నారని చెప్పారు పట్టణాలలోని విద్యార్థులతో పోల్చితే మన పాఠశాల పిల్లలు విద్యలో సంస్కారంలో సంస్కృతిలో అన్ని రంగాల్లో చాలా అద్భుతంగా రాణిస్తున్నారు. ఇది మన ప్రొఫైల్ మోడల్ హై స్కూల్ ఘనత అని పొగిడారు మన పాఠశాల పూర్వ విద్యార్థులు అన్ని రంగాల




అభివృద్ధి చెందుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్, మాట్లాడుతూ గణపురం పట్టణంలో ఫ్రొబెల్ మోడల్ హై స్కూల్ అద్భుతంగా విద్యను అందించి జిల్లా స్థాయిలోనే మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చాయని వారు ప్రసంగించారు విద్యార్థులు నైపుణ్యాలను వారి నిర్వహించిన కౌశ లాలను అడిగి తెలుసుకుని సంతోషపడ్డారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం టీచర్స్ పేరెంట్స్ పాల్గొని విజయవంతం చేశారు.

# ఆరు గ్యారెంటీల హామీలను పగడ్బందీగా అమలు చేయాలి

తల్లాడ/మార్చి27(జర్నలిస్ట్ వార్త):
ఆరు గ్యారెంటీల హామీలను పగడ్బందీగా అమలు చేయాలని సీపీ ఐ ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను పగడ్బందీగా అమలు చేయాలనిడిమాండ్ చేస్తూ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం తల్లాడమండల తహసీల్దార్ కు ప్రతినిధి బృందం వినతి పత్రంఅందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శిస్తుసిపిఐఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలోభాగంగా ఆసరా పెన్షన్లు కొత్తవారికి వెంటనే మంజూరు చేయాలని, బోధకాలు వ్యాధి బాధితులను వికలాంగులుగా గుర్తించి వారికి నెలకు పదివేల రూపాయలు పెన్షన్ను ఇవ్వాలని అన్నారు. బోదకాలు వ్యాధిగ్రస్తులు నరహయాతనను అనుభవిస్తూ, జబ్బు



తీవ్రమై చనిపోతున్నారని ఆయన తెలిపారు. కనీసం మందులకు కూడా చేతులో డబ్బులు లేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని మండలాలలో బోదకాలు వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. కొత్త రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలనిడిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డులు టిఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హులుగా గుర్తించి లబ్ధిదారులకు ఇవ్వకుండా నిలుపుదల చేశారని ఆయన అన్నారు. ఏ ప్రభుత్వ పథకంలో లబ్ధి పొందాలన్నా రేషన్ కార్డు అవసరం ఉన్నదని కాంగ్రెస్ అధికారానికి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పి ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారు తప్ప నేటికీ ఇవ్వలేదని ఆయన అన్నారు తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల హామీల పథకమును పకడ్బందీగా అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ లికార్యక్రమంలోసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యవర్గ సభ్యులు డి శ్రీనివాసరావు మండల నాయకులు ఎస్కే జానీ గొడ్ల పుల్లమ్మ టి శ్రీను డి రమణ వెంకటరమణ నాగులు మీరా వెంకటేశ్వర్లు రాఘవ పుల్లయ్య ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టీజీ క్యాబ్ 24వ, సర్వసభ్య సమావేశం

**- పాల్గొన్న మార్నెనీ రవీందర్ రావు**

హైదారాబాద్/మార్చి27(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో గురువారం 24వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆర్థిక లావాదేవీలపై, టర్నోవర్స్, జిల్లాలోని డిసిసిబి బ్యాంకుల పనితీరు, పురోగతి, ఐటి రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ, నాబార్డ్ సర్కులర్ల అమలు, వ్యవసాయ



రుణాలు, రైతు రుణమాఫీపై సమీక్ష నిర్వహించారు. అనంతరం టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నూతనంగా నియమితులైన ఎడ్ల కృష్ణారావు(వైకే రావు)ని రవీందర్ రావు బోర్డు డైరెక్టర్లతో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గత కొన్నిరోజులుగా టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ సేవలు అందించిన గోపి(ఐఏఎస్)ని బోర్డు డైరెక్టర్లతో, బ్యాంక్ అధికారులతో కలిసి చైర్మన్ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు, వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, కుంభం శ్రీనివాస్ రెడ్డి, చిట్టి దేవేందర్ రెడ్డి, అడ్డి బోజారెడ్డి, మామిల్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, దొండపాటి వేంకటేశ్వర రావు, కుంట రమేష్ రెడ్డి, ప్రొఫెషనల్ డైరెక్టర్లు శ్రీనివాసులు, మోహనయ్య, నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్, టెస్కాబ్ సీజీఎం జ్యోతి, జిఎంలు సురేఖ, సుజాత, లత బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**రైతుల పంటలకు సాగు నీరు అందించడానికి కృషి చేస్తున్నాం**

**దేవాదుల ఫేజ్ 3 పనులను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి**

ధర్మసాగర్ /మార్చి27 (జర్నలిస్ట్ వార్త):రబీ సీజన్ లోనే రైతులకు సాగు నీరు అందించాలనే ఉదేశ్యంతో ఎన్ని అడ్డంకులు ఎదురైనా దేవాదుల 3దశ పనులు పూర్తి చేసి రైతుల పంటలకు సాగు నీరు అందించేందుకు మోటార్లను ఆన్ చేసినట్లు మంత్రులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు అనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ రిజర్వాయర్
దేవన్నపేట శివారులోని జె. చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-3, ప్యాకేజ్ -3 భాగంగా నూతనంగా నిర్మించిన దేవన్నపేట పంప్ హౌస్ మోటార్లను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు, ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి గారు, కేఆర్ నాగరాజు గారు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంప్ హౌస్ లోని మోటార్లను రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పరిశీలించారు. దేవాదుల పంప్ హౌస్ కు సంబంధించిన ఫేజ్ 1, 2, 3లకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికారులతో సమీక్షించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ ను సందర్శించి నీటి విడుదలను పరిశీలించి గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ఫేజ్ 1,2,3లను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పంపు హౌస్ లోని



ఒక్క పంపును ఆన్ చేయడం ద్వారా సుమారు 600నుండి 650క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని తెలిపారు. దింతో స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, జనగామ, కొంత భాగం వర్ధన్నపేట నియోజకవర్గాలలోని పంటలకు సాగునీరు అందించవచ్చన్నారు. దేవాదుల ప్రాజెక్టు గత పదేళ్లుగా ఎందుకు పూర్తి కాలేదనే విషయం మనఅందరికీ తెలుసునని అన్నారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని సమస్యశ్యామలం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి, కార్యదీక్ష ఎలా ఉంటుందో స్పష్టంగా చూస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వ హయంలోనే ఫేస్ త్రీ ని ప్రారంభించుకున్నామని మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలోనే పేజ్ 3 పూర్తి చేయబోతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులపైనే మొత్తం నిధులు పెట్టారని, కొద్దిపాటి నిధులతో పూర్తి చేయవచ్చున్న ఆలోచన లేని కారణంగా దేవాదుల ప్రాజెక్ట్ ఆలస్యమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఎట్టి



పరిస్థితులలోనూ దేవాదుల ఫేజ్ 3 పంప్ హౌస్ ద్వారా నీరును అందించినట్లయితే 70వేల ఆయకట్టు పంటలను సురక్షితం చేయవచ్చని యుద్ధ ప్రాతిపదికన పంప్ హౌస్ మోటార్లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ.దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చివరి ఆయకట్టు వరకు పంటలను కాపాడాలని ఆలోచనతో దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవం చేశారని, ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు కృతజ్ఞతలు తెలిపారు..ఈ సమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జి డబుల్ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల, నీటి పారుదల శాఖ ఉన్నంతాధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడి విగ్రహావిష్కరణకు
# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




తల్లాడ/మార్చి27(జర్నలిస్ట్ వార్త):తల్లాడ పట్టణం బిల్లుపాడు గ్రామంలో కీ"శే"జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహా ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తుమ్మల నాగేశ్వర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారు. తుమ్మల నాగేశ్వరావు ని 29వ తారీకు మధ్యాహ్నం మూడు గంటలకి వైరా రోడ్ లో జీఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నుండి భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలుకుతూ బిల్లుపాడు గ్రామానికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ ఆవిష్కరణ చేసిన అనంతరం జక్కంపూడి కృష్ణమూర్తి పేరు మీదగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి పట్టణం లో పారిశుధ్య సమస్య ను,కోతులు, పందులు బెడద పరిష్కరించండి




సత్తుపల్లి/మార్చి27(జర్నలిస్ట్ వార్త): సత్తుపల్లి పట్టణ పరిధిలోని 23 వార్డులలో నెలకొని ఉన్న అపరిశుభ్ర వాతావరణం, డ్రైనేజీ క్లీనింగ్ వ్యవస్థ సరిగా లేకపోవడం అనే విషయమై సత్తుపల్లి బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ని కలసి పారిశుద్ధ్య కార్యక్రమాలను వేగవంతం చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ వినతి పత్రం అందించడం జరిగింది. అదేవిధంగా పట్టణం లో అన్ని వార్డు లలో విపరీతంగా పందులు, కోతులు సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కాలి ప్రదేశాలలో వీటిని వదిలి పెడుతున్నారు అవి విచ్చలవిడిగా తిరుగుతూన్నాయి అని పందుల యజమానులకు నోటీసు ఇచ్చి పట్టణం లో పందుల బెడద నీ అరికట్టాలని, అదేవిధంగా కోతులు విపరీతంగా పెరిగాయి అని అవి ఇళ్లలోకి వెళ్లి అదిలిస్తే మీదపడి కరుస్తు న్నాయి,అలాగే స్కూల్ కి వెళ్ళే విద్యార్థులు నీ, నడిసి వెళ్లే వారి వెంటపడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి కనుక వాటి బెడద నుండి పట్టణ ప్రజలు రక్షణకి చర్యలు తీసుకోగలరని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగస్వామి, మందా శివ యాదవ్, మెరుగు శేషగిరిరావు, కార్తీక్ యాదవ్, సాలి శివ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టులో భద్రాచలం కళ్యాణ తలంబ్రాలు



పర్వతగిరి/మార్చి27(జర్నలిస్ట్ వార్త):
శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలను పోస్ట్ ద్వారా భక్తులకు అందించనున్నారు. అంతరాలయ అర్చన, కళ్యాణ తలంబ్రాలు కావలసినవారు రూ.450, ముత్యాల తలంబ్రాలు రూ.150 స్థానిక పోస్ట్ ఆఫీస్ లో సంప్రదించి చెల్లించాలని గురువారం తపాలశాఖ అధికారులు తెలిపారు.

# కనిపించని గ్రామ సూచిక బోర్డులు

**- పొదలతో కప్పేస్తున్నా పట్టించుకోని అధికారులు**



పర్వతగిరి/మార్చి27(జర్నలిస్ట్ వార్త): మండలంలోని ఆయా గ్రామాలను సూచించే గ్రామ సూచిక బోర్డులను అధికారులు పట్టించుకోవడం లేదు. బోర్డులకు చెట్లపొదలతో పూర్తిగా అల్లుకపోయి కనిపించకుండా పోతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఆయా గ్రామాల గుండా వెళ్లే కొత్త వారికి గ్రామ సూచిక బోర్డులు కనిపించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇతరత్రా ప్రమాదాలకు గురవుతున్నారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నారం షరీఫ్ గ్రామానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తుంటారు. ఈ క్రమంలో పర్వతగిరి గుండా కల్లెడ మీదుగా అన్నారం షరీఫ్ గ్రామానికి బైపాస్ రోడ్డులో వెళుతుంటారు. ఈ రోడ్డు గుండా వెళ్లే చోట పలు జంక్షన్లు వస్తాయి. ఈ క్రమంలో కల్లెడ గ్రామానికి దారి చూపించే సూచిక బోర్డు మొత్తం చెట్ల పొదలు అలుముకుని కనిపించకుండా పోయింది. చెట్ల పొదలు పూర్తిగా ఎండిపోయినప్పటికీ రోడ్లు, భవనాల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా చెట్ల పొదలను తొలగించి గ్రామ సూచిక బోర్డులు కనిపించేలా ఏర్పాటు చేయాలని పలువురు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# లీకేజీ గురించి ప్రశ్నిస్తే కేసులు పెడతారా

**బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్**

హైదరాబాద్, మార్చి27(జర్నలిస్ట్ వార్త):
లీకేజీ కుంభకోణం నుంచి తప్పించుకోవడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్లీ తన అలవాటు-ప్రకారం అడ్డదారులు తొక్కుతున్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీని ప్రశ్నిస్తే కేసులు పెడతారా..అని నిలదీశారు. లీకేజీ మాఫియాకు, కాంగ్రెస్ నాయకులకు ఉన్న సంబంధాలను ప్రజలకు చెప్పడం నేరమా..? అని అడిగారు. కెటిఆర్ దళితులను ఏమన్నారు.. ఎక్కడ ఎవరిని దూషించారని అట్రాసిటీ- కేసు పెట్టారు..? అని నిలదీశారు. ఆయనకు నిందితుల కులం తెలిసే అవకాశముందా..? అని అడిగారు. పదవ తరగతి విద్యార్థుల్లో ఎస్సి, ఎస్టిలు లేరా.. వారికి జరిగిన అన్యాయంపై కెటిఆర్, క్రిషాంక్ మాట్లాడకూడదా..? అని ప్రశ్నించారు. 80 మంది గురుకుల విద్యార్థుల ప్రాణాలు తీసిన రేవంత్ ప్రభుత్వంపైనా, ఎస్సి సబ్ ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టించినందుకు, యాదాద్రిలో ఉప ముఖ్యమంత్రిని అవమానించినందుకు, 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని గేట్లు- మూసి బంధించినందుకు, అసెంబ్లీ స్పీకర్‌ను దళితుడని అవమానించినందుకు సిఎం రేవంత్ రెడ్డి పైన కేసు నమోదు చేయాలని అన్నారు.

# పంచాయతీ ఎన్నికల కు అమృత గడియలు ఎన్నడో...?

**-పడకేసిన పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు శూన్యం**

**-త్రాగు నీటి సమస్యలతో తంతాలెన్నో**




**కల్లూరు/మార్చి27( జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో సర్పంచ్ పదవి కాలం ముగిసి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ఆదేశాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధికి నోచుకోక దీనస్థితిలో ఉన్నాయి. సర్పంచ్ లు లేకుండా గ్రామాలకు అభివృద్ధి ఎలా ఉంటుంది.ఒక ఇంటికి యాజమని లేకపోతే ఆ కుటుంబం ఎలా ఉంటుందో అలా ఉంది ప్రతి గ్రామం పరిస్థితి. నీళ్లు లేకపోతే ఎవరిని అడగాలి తాగునీరు బోర్లు చెడిపోతే ఎవరిని అడగాలి సమస్యల పరిష్కారానికి కృషి చేసేది ఎవరు అని అని ప్రజలు నిరుత్సాహ పడుతున్నారు.పంచాయతీలో నిధులు లేక స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శులు పెనుబారం మోయలేక అష్ట కష్టాలు పడుతున్న రు. కొన్ని పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రజలు అడుగుతున్న సమస్యలకు పరిష్కారం చూపలేక మొఖం సాటేసుకొని తిరుగుతున్నారు.ఇంకా ఎన్ని నెలలు సర్పంచ్ ఎలక్షన్ కోసం ఎదురు చూడాలి అని అటు ప్రజా ప్రతినిధులు ఇటు ప్రజలు నిరుత్సాహ భావం తో ప్రజలు ఉంటున్నారు.

# కల్లూరు ప్రభుత్వం హాస్పిటల్ నందు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలి



కల్లూరు/మార్చి27(జర్నలిస్ట్ వార్త): కల్లూరు ప్రభుత్వం హాస్పిటల్ నందు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం శాసనసభ లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గంలోని 5 మండలాలో ఒక్క సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలోనే డయాలసిస్ సెంటర్ ఉంది.పేసెంట్లు ఎక్కువగా ఉండటం వలన ఆ సెంటర్ సరిపోవడం లేదన్నారు. అందుకు ప్రవైట్ హాస్పిటల్ లకి వెళ్లి డయాలసిస్ చేయించు కోవాలి అంటే ఖర్చుతో కూడుకున్న పరిస్థితి నెలకొందన్నారు. మద్య తరగతి,పేదరిక డయాలసిస్ బాధితులకు భారం అవుతుంది పెనుబల్లి, కల్లూరులోమండలాలు లో, కొత్తగా 50 పడకల అస్పతి లు ప్రారంబానికి సిద్ధం అవుతున్నాయి అట్టి వాటిలో, డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లయితే పెసెంట్స్ కు ఉపయోగపదుతుందని ప్రభుత్వానికి తెలిపారు. ఈ సందర్బంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగామయి దయానంద్ కు పాప బత్తిని నగేష్ సత్తుపల్లి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు ధన్యవాదములు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**- నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి.**



రాయపర్తి/మార్చి27(జర్నలిస్ట్ వార్త):బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని పాణ్య నాయక్ తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆంగోతు యాకుబ్ తండ్రి గారైన ఆంగోతు దేవోజి,జయరాం తండా(ఎస్) గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ పద్మ రవి నాన్నమ్మ బీకీ,జగన్నాధపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ కుమార్ తండ్రి మచ్చ కొమురయ్య,మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కసరబోయిన కొమురయ్య,కసరబోయిన(తుమ్మల) సాయమ్మ ఇటివల అనారోగ్యలతో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటో హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈధులకంటి రవీందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, ఓ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఆక్కుల సురేందర్ రావు మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, నంగునూరి అశోక్,ఉల్లెంగుల యాదగిరి,ఉల్లెంగుల నర్సయ్య, గారే బిక్షపతి, ఎండి నయీమ్, చెవ్వ కాశీనాదం,ఐత సాంబయ్య, ఎండి రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

# డి ఎల్ పి ఓ గా జీవియస్ నారాయణ



కల్లూరు/మార్చి27(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారిగా గురువారం అదనపు బాధ్యతలను జీ.వి.ఎస్ నారాయణ. స్వీకరించారు.ప్రస్తుతం ఏన్కూర్ మండలం పంచాయతీ అధికారిగా ఆయన విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ట్యాక్స్ చెల్లించాకే హార్వెస్టర్ రోడెక్కించాలి

**ఎం వి ఐ జొన్నలగడ్డ శ్రీనివాసరావు**



**సత్తుపల్లి/మార్చి27(జర్నలిస్ట్ వార్త):** హార్వెస్టర్స్ నిర్వాహకులు, యజమానులు రోడ్డు టాక్స్ చెల్లించిన తర్వాతే తమ వాహనాలను రోడ్డు ఎక్కించాలని సత్తుపల్లి ఎంవిఐ జొన్నలగడ్డ శ్రీనివాసరావు సూచించారు. ఈ సందర్భంగా పలువురు హార్వెస్టర్స్ యజమానులు, నిర్వాహకులు తో ఎంవి ఐ కార్యాలయంలో మాట్లాడుతూ సత్తుపల్లి రవాణా శాఖ పరిధిలో పలు గ్రామాలలో వరి కోతలు ప్రారంభమైన సందర్భంగా హార్వెస్టర్లకు ఇన్సూరెన్స్, సంబంధిత ధ్రువపత్రాలతో పాటు వాటిని నడిపే డ్రైవర్లకు లైసెన్స్ ఉండాలని కోరారు. అంతే కాకుండా రైతులకు కృత్రిమంగా కొరత సృష్టించకుండా రైతులకు అందుబాటులో ఉండే ధరలకే హార్వెస్టింగ్ చేయాలని సూచించారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు

**-ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్**



కల్లూరు/మార్చి27(జర్నలిస్ట్ వార్త): పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరనిలోటని ఇండిపెండెంట్ అసోసియేషన్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు. గురువారం సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సికింద్రాబాద్ నందు పాస్టర్ ప్రవీణ్ పగడాల భౌతికాయాన్ని టియుసిపిఏ (టి.యూ.సి.పి.ఎ) జనరల్ సెక్రెటరీ గోనే సాల్మన్ రాజుతో కలిసి సందర్శించి ఘన నివాళులర్పించారు. క్రైస్తవ సమాజం ఒక మంచి నాయకుని కోల్పోయిందని ఆయన మృతి క్రైస్తవ లోకాన్ని కలిసివేసిందని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సంతాపం తెలియజేయడం జరిగింది. వారి మరణం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి కనుక సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను బయటికి తీయాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీని వీడి ఏ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీలో చేరలేదు

**బిఆర్ఎస్ గ్రామ పార్టీ కార్యదర్శి చందు రాము**



రాయపర్తి/మార్చి27(జర్నలిస్ట్ వార్త):రాయపర్తి మండల కేంద్రం లో గురువారం మా బిఆర్ఎస్ పార్టీ కి సంబదించిన కుటుంబాలు ఎవ్వరు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరలేదని బిఆర్ఎస్ గ్రామ పార్టీ కార్యదర్శి చందు రాము యాదవ్ అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారంతా కాంగ్రెస్ పార్టీ కి చెందిన వారేనని,కాంగ్రెస్ పార్టీ లో చేరినవారు అని చెబుతున్న వారిలో ఏ ఒక్కరూ కూడా బిఆర్ఎస్ పార్టీ కి సంబంధించిన వారు కాదని అన్నారు.కొంతమంది కాంగ్రెస్ నాయకులు కావాలనే ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరిక



రాయపర్తి/మార్చి27(జర్నలిస్ట్ వార్త):మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ టీపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమల పట్ల ఆకర్షితులై సుమారు 30 కుటుంబాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పు పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలోకి చేరిన వారిలో మహమ్మద్ రజియా బేగం, మహబూబా, నైమా రేష్మ నూరున్ సక్రుణ్, జయ బుల్ నసీమా,రజియా మరియు యాకూబ్ పాషా జహీర్ హైమద్ రఫీ ఎస్కే పాషా యాకుబ్ పాషా చాంద్ పాషా అబ్దుల్ సర్వర్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు మండల అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్,మాజీ రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సమ్మయ్య, ఎండి నయీమ్,మాచర్ల ప్రభాకర్, గారే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరపల్లి లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



రాయపర్తి/మార్చి27(జర్నలిస్ట్ వార్త):మండలంలోని వెంకటేశ్వర పల్లి లో గ్రామంలో పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు గురువారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఇఫ్తార్ విందులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి పాల్గొని ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఆశ్రఫ్ పాషా, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

**- ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి**




**రాయపర్తి/మార్చి27(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బి ఆర్ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టై, బెల్ట్, షూస్, స్కూల్ యూనిఫామ్స్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు.విద్యార్దులు కష్టంతో కాకుండా ఇష్టం తో చదివి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ గజావెల్లి అనంత ప్రసాద్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, బద్దం వేణు గోపాల్ రెడ్డి,రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,మాజీ సర్పంచ్ వశపాక కుమారస్వామి,ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, చందు రామ్, ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ యూసఫ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో జన సమీకరణ చేయాలి



పర్వతగిరి/మార్చి27(జర్నలిస్ట్ వార్త): వరంగల్ లో ఏప్రిల్ 27న జరిగే భారీ బహిరంగ సభకు జన సమీకరణ చేయాలని గురువారం బిఆర్ఎస్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో సమావేశమైనారు. ఈ సమావేశానికి హాజరైన పిఎసిఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాలు అవుతున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హాజరవుతారని, రాబోయే కాలమంతా బిఆర్ఎస్ పార్టీ దేనని నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో ప్రతిపక్ష పాత్ర పోషించి, ప్రజల తరపున ఉండాలని కోరారు. వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి లూనావత్ పంతులు, మాజీ జిల్లా రైతుబందు సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ రైతుబంధు మండలాధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచులు బండి సంతోష్, వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చిన్న మాధవరావు, దర్నోజు దేవేందర్, మండల యూత్ అధ్యక్షుడు బూర శ్యామ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జీడి గట్టయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు భుక్య రవి, మహిళా అధ్యక్షురాలు బరిగల విజయ, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాసాని వెంకట్, భూక్య వీరన్న, దేవీలాల్, నాయకులు చిరుత విజయ్, బద్రు నాయక్, దొమ్మటి రాజు, కందికట్ల ప్రవీణ్, రవీందర్, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు రాసిపెట్టినంత కాలం బతికేస్తా



## బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరికలపై సల్మాన్ ఖాన్ వైరాగ్యం..
## సికందర్ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో స్పందన

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ను హతమారుస్తామని బిష్ణోయ్ గ్యాంగ్ పదే పదే హెచ్చరికలు చేస్తున్న సంగతి తెలిసిందే. సల్మాన్ ఖాన్ ను అంతమొందించేందుకు పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రయత్నించింది. ఈ హెచ్చరికలు, హత్యాయత్నాలపై సల్మాన్ ఖాన్ తాజాగా స్పందించారు. తన తాజా చిత్రం 'సికందర్' ప్రమోషన్ కార్యక్రమంలో యాంకర్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ.. దేవుడు రాసిపెట్టినంత కాలం జీవిస్తానని వైరాగ్యంతో స్పందించారు. తన జీవితం అల్లా చేతుల్లో ఉందని, ఆయన ఎంతకాలం జీవించాలని రాశాడో తెలియదని అన్నారు. ఎవరు ఎంత కాలం జీవించాలని దేవుడు ముందే రాసిపెడతాడని సల్మాన్ చెప్పారు. ఎవరూ కూడా శాశ్వతంగా భూమిమీదే ఉండిపోలేరని, ఆయుష్షు ఉన్నంతకాలం జీవించక తప్పదన్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల ముంబైలోని సల్మాన్ అపార్ట్ మెంట్ వద్ద ఇద్దరు యువకులు కాల్పులు జరపడం తెలిసిందే. ఈ ఘటనపై స్పందిస్తూ బిష్ణోయ్ గ్యాంగ్ అప్పట్లో ఓ ప్రకటన విడుదల చేసింది. కాల్పులకు పాల్పడింది తమ మనుషులేనని, సల్మాన్ ను హతమార్చేందుకు ప్రయత్నించామని తెలిపింది. కృష్ణ జింకలను వేటాడిన ఘటనకు సంబంధించి బిష్ణోయ్ కమ్యూనిటీకి సల్మాన్ బహిరంగ క్షమాపణ చెబితే అతడిని ప్రాణాలతో వదిలేసే విషయం ఆలోచిస్తామని పేర్కొంది. కాల్పుల ఘటన నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం సల్మాన్ ఖాన్ భద్రతను భారీగా పెంచింది.

# రామ్ చరణ్ బర్త్ డే స్పెషల్..
# 'పెద్ది' ఫస్ట్ లుక్ !







గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఆర్‌సీ 16. ఈరోజు చెర్రీ బర్త్ డే సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. అలాగే ముందు అనుకున్నట్టే ఈ చిత్రానికి 'పెద్ది' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. 'పెద్ది' ఫస్ట్‌లుక్ సింప్లీ సూపర్బ్‌గా ఉంది. గుబురు గడ్డం, పొడవాటి జుట్టుతో చరణ్ ఊరమాస్ లుక్‌లో అదరగొట్టారు. ఈ చిత్రంలో చెర్రీ పక్కన హీరోయిన్‌గా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ నటిస్తుండగా... శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ బాణీలు అందిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

# 'వీర ధీర శూర'
## వచ్చేస్తోంది..!




తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'వీర ధీర శూర' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు ఎస్.యు.అరుణ్ కుమార్ డైరెక్ట్ చేయగా పూర్తి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీ ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యింది. అయితే, నేడు(మార్చి 27) ఈ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది.

కానీ, కొన్ని కారణాల వల్ల ఈ సినిమా రిలీజ్ ఆలస్యం అయ్యింది. కొన్ని సమస్యలు తలెత్తడంతో ఈ సినిమా రిలీజ్ లేట్ అయ్యిందని మేకర్స్ చెప్పుకొచ్చారు. దీంతో మరి ఈ సినిమా నేడు రిలీజ్ అవుతుందా లేదా అనే సందేహం ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ విషయంపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్ర రిలీజ్‌కు సంబంధించిన అన్ని సమస్యలు తొలగిపోయాయని.. నేటి సాయంత్రం నుంచి ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ అవుతుందని మేకర్స్ స్పష్టం చేశారు.

దీంతో విక్రమ్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో దుషారా విజయన్ హీరోయిన్‌గా నటిస్తుండగా జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.




# శ్రుతిహాసన్ కలల డైరెక్టర్



విశ్వనటుడు కమల్ హాసన్ వారసురాలిగా శ్రుతి హాసన్ చిత్ర పరిశ్రమలోకి వచ్చి రాణిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తమిళ, తెలుగు, హిందీ చిత్రాల్లో నటించింది. నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకుంది. ఎంతో మంది హీరోలతో ..మరెంతో మంది స్టార్ డైరెక్టర్లతో పనిచేసింది. సాధారణంగా ఏ హీరోయిన్ అయినా పనిచేయాలనే డైరెక్టర్ ఎవరు? అంటే వెంటనే మణిరత్నం పేరు చెబుతుంటారు.ఆయన జానర్ మంచి రొమాంటిక్ స్టోరీల్లో నటించాలని ఆశ పడుతుంటారు. ఆ తర్వాత శంకర్ పేరు వినిపిస్తుంది. ఇండియన్ సినిమాలో వీళ్లిద్దరు ఎంతో ప్రత్యేకమైన డైరెక్టర్లు. కాలం మారినా..తరాలు మారినా? వాళ్లతో పనిచేయడం అన్నది ప్రతీ నటి ఓ డ్రీమ్గా భావిస్తుంది. కానీ శ్రుతి హాసన్ డ్రీమ్ లో ఆ స్టార్ డైరెక్టర్లు ఇద్దరు లేరు. శ్రుతి హాసన్ కలల డైరెక్టర్ ఎవరు? అంటే యువ దర్శకుడు లోకేష్ కనగరాజ్ పేరు చెప్పింది.ఈయన పట్టు మని పది సినిమాలు కూడా తీయలేదు. చేసింది నాలుగైదు సినిమాలే. అయితే దర్శకుడిగా తనకంటూ ఓ బ్రాండ్ ని క్రియేట్ చేసుకున్నాడు. పాన్ ఇండియా మార్కెట్ లో లోకేష్ అంటే ఓ బ్రాండ్. తనకంటూ ఓ యూనివర్స్ ని క్రియేట్ చేసుకుని సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడతను సూపర్ స్టార్ రజనీ కాంత్ హీరోగా %-%కూలీ%-% చిత్రం తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.ఇందులో శ్రుతి హాసన్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తుంది. ఆ రకంగా శ్రుతి హాసన్ డ్రీమ్ %-%కూలీ%-% చిత్రంతో నెర వేరుతుంది. ఈ సినిమా కంటే ముందే అమ్మడు లోకష్ తో కలిసి ఓ యాడ్ షూడ్ లో రొమాంటిక్ గానూ నటించింది. ఆ షూట్ తర్వాత ఇద్దరి మధ్య రిలేషన్ ఉన్నట్లు సోషల్ మీడియాలో కథనాలు కూడా వచ్చాయి.

# క్యూట్ ఈషా
## సోషల్ మీడియా ఫాలోయింగ్

టాలీవుడ్‌లో ఉత్తరాది ముద్దుగుమ్మలు, మలయాళీ కుట్టీలు రాజ్యం ఏళుతున్న సమయంలో తెలుగు అమ్మాయిలకు కనీసం అవకాశాలు దక్కడం లేదు. ఇలాంటి సమయంలో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన తెలుగు అమ్మాయి ఈషా రెబ్బ. వరంగల్‌లో పుట్టిన ఈమె వరంగల్‌లో పెరిగింది. ఎంబీఏ పట్టా పొందిన ఈషా సినిమాలపై ఆసక్తితో మోడలింగ్ చేసింది. దర్శకుడు మోహన కృష్ణ ఇంద్రగంటి సినిమా కోసం ఆడిషన్ ఇచ్చింది. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సినిమాలో చిన్న పాత్రలో కనిపించిన ఈషా రెబ్బా అప్పటి నుంచి వరుసగా సినిమాలు చేస్తూనే వచ్చింది. హీరోయిన్ గానే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్టుగాను సినిమాలు చేయడం ద్వారా ఈషా రెబ్బకి మంచి గుర్తింపు దక్కింది.2013లో అంతకు ముందు ఆ తర్వాత, 2015లో బందిపోటు, 2017 అమితుమి ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సినిమాల్లోనూ హీరోయిన్‌గా నటించింది. స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్‌గా నటించే అవకాశాలు రానప్పటికీ చిన్న హీరోల సినిమాల్లో, చిన్న బడ్జెట్ సినిమాల్లో ఈమెకు హీరోయిన్‌గా అవకాశాలు దక్కాయి. సోషల్ మీడియాలో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈషా రెబ్బ పేరు నార్త్ అమ్మాయి అనే ఫీల్‌ను కలిగిస్తుందని కొందరు అంటారు. అందుకే టాలీవుడ్‌లో ఈ అమ్మడికి మంచి గుర్తింపు లభించింది అనేది కొందరి మాట. ఆ విషయం పక్కన పెడితే సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది.



# పవన్ క్రేజ్ ముందు
## పాన్ ఇండియా సినిమాలు జుజుబి!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో దర్శకుడు హరీష్ శంకర్ తో చేస్తున్న సాలిడ్ మాస్ చిత్రం "ఉస్తాద్ భగత్ సింగ్" కూడా ఒకటి. మరి పవన్ కళ్యాణ్ ఇచ్చిన కొన్ని రోజుల వ్యవధిలోనే సాలిడ్ కంటెంట్ ని మేకర్స్ చేసేసి ఆశ్చర్య పరిచారు. దీనితో ఈ సినిమాపై కూడా మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాపై నిర్మాత రవి శంకర్ కామెంట్స్ మంచి వైరల్ గా మారాయి.కళ్యాణ్ గారి క్రేజ్ ముందు ఏ పాన్ ఇండియా సినిమా కూడా పనికిరాదు అన్నట్లుగా వ్యాఖ్యానించారు. నితిన్ రాబిన్ హుడ్ ప్రమోషన్స్ లో చేసిన లేటెస్ట్ కామెంట్స్ వైరల్ గా మారాయి. పవన్ డేట్స్ కోసం తాము ఎదురు చూస్తున్నాము అని వచ్చే ఏడాది ఎలాగైనా సినిమా రిలీజ్ చేస్తామని పవన్ ఫ్యాన్స్ కి క్రేజీ కిక్ ని వారు అందించారు. దీనితో ఈ సాలిడ్ స్టేట్మెంట్ మంచి వైరల్ గా చక్కర్లు కొడుతోంది.